కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శనివారం 02 డిసెంబర్ 2023 8 పేజీలు

## ఎస్ఆర్ఆర్ కళాశాలలోని స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



(వివరాలు 2లో)

# ఈవిఎం పెట్టెలో అభ్యర్థుల తలరాతలు



- రేపే ఓట్ల లెక్కింపు
- మధ్యాహ్నం వరకు ఫలితాలు వెల్లడి
- కీలకంగా మారనున్న మహిళా ఓటర్లు
- అభ్యర్థుల్లో టెన్షన్.... టెన్షన్....

సూర్య జగిత్యాల

శాసనసభ ఎన్నికలు ముగిసి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 3 న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించిన అనం తరం ఈవిఎంలలో ఓట్లను లెక్కించనున్నారు. మధ్యాహ్నం వరకు ఫలితాలు వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయి. మరో 24 గంటల్లో ఈవిఎం పెట్టెలు తెరుచుకొనుండగా వాటిలో నిక్షిప్తమైన అభ్యర్థుల తలరాతలు ఏ విధంగా మారనున్నాయి అని ఓటర్లు, ఆయా పార్టీల నాయకులు ఆసక్తిగా వేచి చూస్తున్నారు. మరోవైపు ఫలితాల సమయం దగ్గర (మిగతా 2లో)





## గెలుపు పై ఎవరి ధీమా వారిదే

### - అసెంబ్లీ ఎన్నికల్లో విజయంపై ప్రధాన పార్టీ అభ్యర్థుల విశ్వాసం

సూర్య రాజన్న సిరిసిల్ల

అసెంబ్లీ సాధారణ ఎన్నికలు పూర్తయి మరొక రోజులో ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో గెలుపు పై ప్రధాన పార్టీల అభ్యర్థులు ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల మూడున జరిగే కౌంటింగ్ లో తామే విజయం సాధించనున్నట్టు ప్రకటించారు.



**-దొరల రాజ్యం అంతమై ప్రజారాజ్యం రాబోతోంది.**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి**

త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో దొరల కుటుంబ పాలన అంతమై ప్రజారాజ్యం రాబోతోందని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం సిరిసిల్లలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నిరంకుశ కుటుంబ పార్టీకి ప్రజలు ఓటు రూపంలో గుణపాఠం చెప్పారన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం లోనే కాక రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించబో తుందన్నారు. ఎన్నికలపై వస్తున్న ఎగ్జిట్ పోల్స్ కూడా అన్ని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడ్డ నాయకులు, కార్యకర్తల తోపాటు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమకు మద్దతు తెలిపిన కమ్యూనిస్టు పార్టీకి కూడా కేకే (మిగతా 2లో)

## స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవిఎం యంత్రాల తరలింపు పూర్తి

### - కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

సూర్య, సెంటినరీ కాలనీ



స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాల తరలింపు పూర్తయిందని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో యంత్రాల తరలింపు ప్రక్రియను రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా,. పెద్దపల్లి, మంథని అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు శ్రీధర లతో కలిసి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మంథని అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించిన ఈవిఎం యంత్రాలను గురువారం రాత్రి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచామని, (మిగతా 2లో)

# ఈవిఎం పెట్టెలలో అభ్యర్థుల తలరాతలు.....!

(మొదటి పేజి తరువాయి)

పడుతున్న కొద్ది అభ్యర్థుల్లో టెన్షన్ పెరుగుతుంది. జగిత్యాల నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు బిఆర్ఎస్ నుండి డాక్టర్ సంజయ్ కుమార్, కాంగ్రెస్ నుండి జీవన్ రెడ్డి, బిజెపి నుండి భోగ శ్రావణిలు బరిలో ఉన్నారు. ధర్మపురి నియోజక వర్గములో బిఆర్ఎస్ నుండి కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ నుండి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, బిజెపి నుండి సోగాల కుమార్ లు బరిలో ఉన్నారు. కోరుట్లలో బిఆర్ఎస్ నుండి కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ నుండి జువ్వాడి నర్సింగ రావు, బిజెపి నుండి ధర్మపురి అరవింద్ లు బరిలో ఉన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లోనూ పురుషుల కంటే మహిళలే ఎక్కువగా తమ ఓటు హక్కు వినియోగించుకోగా అభ్యర్థుల గెలుపు ఓటముల్లో మహిళా ఓటర్లు కీలకంగా మారనున్నారు. జగిత్యాల నియోజకవర్గం లో 2,31,468 మంది ఓటర్లకు గాను పురుషులు 78,920 మహిళలు 95,651 మొత్తం 1,74,584 ఓట్లు పోలయ్యాయి. ధర్మపురి నియోజకవర్గంలో 2,26,880 ఓట్లకు గాను పురుషులు 83,567 మహిళలు 95,704 మొత్తం 1,79,271 మంది ఓటు వేశారు. కోరుట్లలో 2,40,855కు గాను పురుషులు 80,353 మహిళలు 1,01,785 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కోసం వీఆర్కే కళాశాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను వీఆర్కే కళాశాలకు తరలించి మూడంచెల కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. అయితే ఓటర్లు ఎవరిని ఆదరించారొ, ఏ పార్టీల అభ్యర్థులకు పట్టం కట్టనున్నారో ఈవిఎంలు తెరిచి ఓట్లు లెక్కించే వరకు వేచి చూడాల్సి ఉంది.

# గెలుపు పై ఎవరి ధీమా వారిదే





(మొదటి పేజి తరువాయి)

మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**ఫేక్ సర్వేలు నమ్మొద్దు. మరోసారి విజయం మాదే.**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**

అసెంబ్లీ సాధారణ ఎన్నికల ఫలితాలపై వస్తున్న ఫేక్ సర్వేలను నమ్మొద్దని మరోసారి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించబోతోంది ఆ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య స్పష్టం చేశారు. శుక్రవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడారు. సిరిసిల్లలో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేసిన అభివృద్ధి పనులకు ప్రజలు మరోసారి పట్టం కట్టారు అన్నారు.కొన్ని మీడియా సంస్థలు,రాజకీయ పార్టీలు ఫేక్ సర్వేలతో ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నాయని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు గెలుస్తున్నట్టు కొంతమంది ఇప్పటికే సంబరాలు చేసుకుంటున్నారని,కానీ ఆ సంబరాలు వారికి రెండు రోజులు మాత్రమే ఆనందాన్ని ఇస్తాయన్నారు. ఈ నెల మూడున జరిగే కౌంటింగ్ లో విసిరిసిల్ల నియోజకవర్గం నుండి కల్వకుంట్ల తారక రామారావు భారీ మెజారిటీతో గెలుపు పొందుతున్నారని ఆయన వెల్లడించారు.

**-ప్రజల మద్దతు మాకే**

**బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డి**



అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో ప్రజలు తమకు అనూహ్య రైతుల మద్దతు తెలిపారని బిజెపి సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి రాని రుద్రమ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం సిరిసిల్లలోని బిజెపి కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిజెపికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది అన్నారు. ప్రచారంలో భాగంగా ప్రజలు అధికార పార్టీతో ఉన్న సమస్యలు తమకు తెలిపారని ఆమె వెల్లడించారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె అన్నారు.ఈ నెల మూడున జరిగే కౌంటింగ్ లో బిజెపి పార్టీ భారీ మెజారిటీతో గెలవబోతోందని పేర్కొన్నారు.

### ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా

# పోలింగ్ ప్రక్రియ ముగిసింది




**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి**

**- కౌంటింగ్ సెంటర్ వద్ద పటిష్ట బందోబస్తు**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కమిషనరేట్ వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ ముగిసిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి అన్నారు.కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు శుక్రవారం నాడు అన్నీ పోలీస్ స్టేషన్ల, వివిధ విభాగాలకు చెందిన అధికారులందరితో పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఐపీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళిక, క్రమశిక్షణతో అధికారుల ందరూ పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా అన్ని స్థాయిలకు చెందిన అధికారులు పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎంతో అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించబడ్డ విధులు సక్రమంగా నిర్వహించారన్నారు. దీనికిగాను అన్ని విభాగాలకు చెందిన అన్ని స్థాయిలకు చెందిన అధికారులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసినప్పటికీ, పోస్ట్ పోలింగ్ ఇంకా మిగిలి ఉందని అధికారులు, సిబ్బంది గుర్తించాలన్నారు. డిసెంబర్ 3వ తేదీన ఎన్నికల కమీషన్, ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. దీనికిగాను కరీంనగర్‌లోని నాలుగు నియోజకవర్గాలయిన కరీంనగర్, చొప్పదండి,మానకొండూర్, హుజూరాబాద్ లకు చెందిన ఈవీఎంలను స్థానిక ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు స్ట్రాంగ్ రూమ్ లు ఏర్పాటు చేసి వాటిని అవసరమయిన భద్రత కలిపించామన్నారు. ఇదే కళాశాల యందు నియోజకవర్గాల వారిగా కౌంటింగ్ సెంటర్ లను ఏర్పాటు చేశామన్నారు. స్ట్రాంగ్ రూముల భద్రతకై కేంద్ర సాయుధ బలగాలని కేటాయించమన్నారు. కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన పటిష్ట బందోబస్త్ ప్రణాళిక సిద్ధం చేశామని, అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించా లన్నారు. విధుల్లో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దన్నారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా ప్రశాంతంగా ముగిసేలా నిబద్ధత తో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణ(శాంతి భద్రతలు), సి.రాజు, (పరిపాలన), ఏసీపీలు నరేందర్ (టౌన్), కరుణాకర్ రావు(రూరల్) జీవన్ రెడ్డి (హుజూరాబాద్), శ్రీనివాస్ (సి.ఎస్.బి), సర్వర్ (ట్రాఫిక్) విజయ్ కుమార్ (సీ.సీ.ఆర్.బి/ ఎలక్షన్స్ సెల్), కాశయ్య (ఐటీ సెల్ ),మాధవి (సి.సి.ఎస్), వేణు (సి టి సి), ప్రతాప్ (ఎ.ఆర్.) అన్నీ పోలీసు స్టేషన్ లకు చెందిన ఎస్.హెచ్. ఓ లు, హెడక్వార్టర్స్ కి చెందిన ఆర్.ఐ. లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్ఆర్ఆర్ కళాశాలలోని స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి








# పోలింగ్ తీరుపై కార్యకర్తలతో సమాలోచనలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గానికి గురువారం జరిగిన ఎన్నికల్లో పోలింగ్ తీరుపై తమ పార్టీకి ఎంత శాతం ఓట్లు వచ్చాయని అనే అంశంపై ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ అనుచరులతో సమాలోచనలు జరిపారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ లోని తన ఇంట్లో నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో పోలింగ్ సరళి పై చర్చలు జరిపారు. ఎవరెవరు తమకు సహాయం చేశారు. ఎవరైనా గ్రామాల్లో పనిచేయకుండా ఉన్నారా.... అన్న విషయాలను కార్యకర్తలు కౌశిక్ రెడ్డికి తెలిపారు. తమ గ్రామంలో ఆధిక్యత వస్తుందని ఆయా గ్రామాల



నాయకులు లెక్కలు కట్టి మరీ చెబుతున్నారు. మన పార్టీ విజయం సాధిస్తుందని నమ్మకంగా చెబుతున్నారు. ఎన్నికల్లో తనకోసం కష్టపడి పని చేసినందుకు కౌశిక్ రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం రోజు ఫలితాలు అనంతరం మళ్లీ చర్చలు చేసుకుందామని కార్యకర్తలతో అన్నారు.

**సింగాపూర్ లో.....**

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని తన నివాసంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు గురువారం జరిగిన ఎన్నికల ఓటింగ్ సరళి పై ముఖ్య కార్యకర్తలతో సమీక్ష జరిపారు. ఏయే గ్రామాల్లో తమకు ఆదిత్య ఉంటుంది. ఏ ఏ గ్రామాల్లో ప్రత్యర్థులకు పట్టు ఉంది. అక్కడ మనం ఎలాంటి ఫలితాలు సాధించామనే విషయాలను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తుండడంతో ఎగ్జిట్ పోల్స్ సైతం కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ప్రకటిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు తమ విజయం తథ్యం అనే రీతిలో భావాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ శివారులో వరంగల్ - కరీంనగర్ రాష్ట్ర రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం ఎదురుగా వస్తున్న కారు - మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో మోటార్ సైకిల్ పై వస్తున్న తుమ్మనపల్లి గ్రామానికి చెందిన ముప్పు రమేష్ (38) కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అతడు మృతి చెందాడని వారు తెలిపారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేశ్ ఆధ్వర్యంలో వెలిచాల గ్రామంలోని ప్రశాంతి బాల బాలికల కేర్ గృహంను సందర్శించి ఎయిడ్స్ వ్యాధి కి గురైన బాలబాలికలకు భారత రాజ్యాంగం కల్పిస్తున్న హక్కుల గురించి, పిల్లలు బాల్యం నుంచే మంచి నడవడిక ను అలవర్చుకోవాలని, చక్కగా చదువుకొని క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని, ఈ సందర్భంగా వసతి గృహం లో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ కృష్ణార్జున చారి, తణుకు మహేష్, ఆశాడపు శ్రీనివాస్, వసతి గృహం నిర్వాహకులు సిరిల్ పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని తుర్కల మద్దికుంట గ్రామంలోని ఈదునూరి దుర్గయ్య ఇల్లు శుక్రవారం షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లోని విలువైన వస్తువులు నగదు బంగారం టీవీ సుమారు మూడు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని ఫైర్ అధికారి దేవానంది శ్రీనివాస్ పేర్కొన్నారు. సకాలంలో ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలు చల్లార్చడం వలన పెను ప్రమాదం తప్పిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది సిరాజుద్దీన్, కుమారస్వామి, శ్రీనివాస్ ,శ్రవణ్ కుమార్, నరేందర్ లో ఉన్నారు.






## ఘనంగా పోలీస్ కానిస్టేబుల్ కృష్ణన్న వర్ధంతి వేడుకలు

**సూర్య, వీణవంక**

తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసినటువంటి పోలీస్ కానిస్టేబుల్ కృష్ణన్న ముదిరాజ్ 14వ వర్ధంతి సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో సాయంత్రం వీణవంక మండల ముదిరాజ్ సంఘం, మల్లారెడ్డిపల్లి గణేష్ కళా బృందం వారి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, వీణవంక మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొలిపాక స్వామి ముదిరాజ్, మల్లారెడ్డిపల్లి ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ ఉపాధ్యక్షులు రాయనవేని రాజయ్య ముదిరాజ్, బిజెపి నాయకుడు పల్లెర్ల కిరణ్, గణేష్ కళాబృందం వ్యవస్థాపకులు గోనెల సమ్మన్న ముదిరాజ్, అధ్యక్షులు రాయనవేని తిరుపతి ముదిరాజ్, కళాకారులు గోనెల పెద్దులు ముదిరాజ్, మల్లారెడ్డిపల్లి ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పూదరి సమ్మయ్య ముదిరాజ్, కళాకారులు కొలిపాక రామస్వామి ముదిరాజ్, బిజెపి నాయకులు దూలం సురేష్ గౌడ్, గంధం ప్రశాంత్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక

**సూర్య,కరీంనగర్ రూరల్**

ఎస్.జి.ఎఫ్. జాతీయ స్థాయి ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలకు అలుగునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థి నిజాం అస్మిత ఎంపికైనట్లు పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాదరావు తెలిపారు,ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన నిజాం అస్మితను శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాదరావు అభినం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నవంబర్ 26న వరంగల్ జిల్లా తొర్రూరులో ఎస్. జి .ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలలో నిజాం అస్మిత అత్యధిక ప్రతిభ కనబరచి కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. డిసెంబర్ 7 నుంచి 10 వరకు గుజరాత్ రాష్ట్రంలోని నందియాడ్‌లో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ వి. యు. ఎం. ప్రసాద్, అనుకర్ రావు, రష్మిత, ప్రసూన, వినోద్ రావు,ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ సమన్వయకర్త ఆర్.నాగరాజు పి.ఈ.టీ లు తిరుపతి, శ్రీధర్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.



## అమాట్ అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్-2024 గోడ ప్రతి ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గణిత శాస్త్రం చాలా ప్రాముఖ్యమైనదని, వివిధ పోటీ పరీక్షలకు ఉపకరిస్తుం దని తద్వారా విజయం సాధించడం చాలా సులువుగా ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో డిసెంబర్ 22వ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహింపబడే అల్ఫోర్స్ మాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ - 2024 గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస రామనుజన్ భారతదేశ చాలా గర్వించదగ్గ గణిత శాస్త్రవేత్తనీ, భారతదేశ గణిత రంగానికి వారు చేసిన సేవలు చారిత్రాత్మమైనవని, ఆదర్శనీయమైనవని చెప్పారు. చిన్నతనం నుండే వారు గణితం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి గణితశాస్త్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసారని తెలిపారు. వారి విశిష్టతను , చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేయడానికై ప్రతి సంవత్సరం వారి జాపకర్థమై విద్యార్థులకు ప్రతిభ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ సంవత్సరం సైతం అదే స్పూర్తితో పరీక్షను నిర్వహించడానికి అన్ని సన్నహాలు చేస్తూన్నామని తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద మ్యాథ్స్ ఒలంపియాడ్ అని హార్షం వ్యక్తం చేసారు. ఈ పరీక్షను 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు ఈ నెల 17వ తేదిన (ఆదివారం) ఉదయం 10గ?లకు తెలంగాణలోని వివిధ అల్ఫోర్స్ పాఠశాలల్లో, కళాశాలల్లో పరిక్షను నిర్వహించడం జరుగుతుందని




తెలుపుతూ ఈ పరిక్షలో మొదటి 3 స్థానాలలో గెలిచిన విద్యార్థులకు 22వ తేదిన శ్రీనివాసన్ రామనుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహింపబడే జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో అతిథుల చేతుల మీదుగా బహుమతులను, నగదు పారితోషి కాలను ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా విద్యార్థులకు ప్రోత్సహం అందించడానికై పోటి పరీక్షకు హాజరైన ప్రతి విద్యార్థికి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.ఈ పరీక్షకు ఎటువంటి రుసుము లేదని, అల్ఫోర్స్ శాఖలు ఉన్న హైదారాబాద్, కరీంనగర్, జగిత్యాల, హన్మకొండ, వర్ధన్నపేట, వరంగల్, మంచిర్యాల, నిర్మల్, భైంసా, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మరియు కరీంనగర్ లోని గోపాల్ రావు పేటలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులు ప్యాడ్, పెన్, పెన్సిల్, పాఠశాల నుండి ధృవీకరణపత్రం లేదా ఐడి కార్డు తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే వారు గంటకు ముందు సంబందిత కేంద్రంలో ఉండాలని చెప్పారు.ఇట్టి అవకాశాన్ని విద్యార్థులందలు సద్వినియోగం చేసుకొని గణితశాస్త్రం పట్ల పట్టు సాధించాలని ముందస్తు అభినందనలు తెలియజేశారు. విద్యాసంస్థల యజమాన్యలు వారి విద్యార్థులకు సమాచారం అందజేసి ప్రోత్సహం అందించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9160294441, 9398230614, 9246934441 నందు సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య సంస్థల సిబ్బంది, పరీక్ష నిర్వహకులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**సూర్య జగిత్యాల**

హెచ్ ఐ వి ప్రతిస్పందన రూపొందిడంలో కమ్యూనిటీలు చూపిన కీలకమైన ప్రభావాన్ని గుర్తించడానికి ప్రపంచఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం “లెట్ కమ్యునిటిస్ లీడ్” అనే థీం రూపొందించడం జరిగిందని శుక్రవారం జగిత్యాలలోని నర్సింగ్ కళాశాల సమావేశ మందిరంలో జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ అవగాహణ కార్యక్రమములో జిల్లా హెచ్.ఐ.వి. %డ% ఎయిడ్స్ నియంత్రణ ప్రోగ్రాం అధికారి డా. యన్. శ్రీనివాస్ అన్నారు. హెచ్ఐవి వల్ల కలిగే ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పాటిస్తారు. ఈ రోజు ప్రపంచ సంఘీభావానికి ఒక అవకాశం, ఎందుకంటే ప్రజలుహెచ్ఐవితో జీవిస్తున్న వారికి మద్దతు ఇవ్వడానికి, వైరస్తో జీవించే వారు ఎదుర్కొంటున్న విస్తృతమైనకళంకం, వివక్ష వంటి కీలకమైన అంశాల గురించి అవగాహన పెంపొందించుకోవడానికి,కొత్త ఇన్ఫెక్షన్లను



నివారించడంలో విశేష ప్రయత్నాల కోసం అవకాశం కల్పిస్తుంది అని తెలిపారు.గతంలో హెచ్ఐవి సోకిన వ్యక్తుల్లో 80 శాతం మరణాల సంబంధించేవని, ప్రస్తుతము ఆ మరణాలు 30 శాతానికి తగ్గించబడినవని, హెచ్ ఐ వి సోకినప్పటికిని, జీవన విధానంలో మార్పుల వల్ల, ఒక దీర్ఘకాల వ్యాధిగాను, నివారించదగిన వ్యాధిగాను రూపొందిందని, నిరంతర పరీక్షలు, చికిత్స ద్వారా వ్యక్తి ఆయుప్రమానం పెంపొందిందని తెలిపారు. వ్యాధి లక్షణాలను ప్రజల్లో విస్తృత ప్రచారం చేయడం వల్లవ్యాధిని అరికట్టడంతో పాటు ప్రాథమిక దశలోనే గుర్తించడం, స్వీయ పరీక్షా విధానాల గూర్చి తెలపడం వల్ల వ్యాధి సోకడానికి అవకాశం ఉన్న వ్యక్తులకు ఈ పరీక్షలు ఎంతగానో తోడ్పడుతావని, స్వచ్ఛందసేవా సంస్థలు, ఆరోగ్య కార్యకర్తలు ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎ.ఆర్.టి. వైద్యాధికారి డా. శివాణి వ్యాధి నియంత్రణ, హెచ్. ఐ. వి. సోకిన వారికి అందిస్తున్న సేవల గూర్చి వివరించారు. జిల్లా అసంక్రమిక వ్యాదుల నియంత్రణ ప్రోగ్రాం అధికారి డా. యం.డి. సమియుద్దిన్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి. నియంత్రణ లో తమ భాద్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తామని ప్రతిజ్ఞ పూనాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ ప్రాజెక్ట్ జిల్లా అధికారి స్వామీ మాట్లాడుతూ వ్యాధికి



సంబందించిన విషయ పరిజ్ఞానాన్ని హై రిస్క్ వారికి అవగాహణ కల్పించడం లో సఫలీక్రుతులంయ్యామని, ఇప్పుడు సాధారణ ప్రజలకు కూడా అవగాన కల్పించి ప్రవర్తన మార్పులు తీసుకువచ్చి వ్యాధి వ్యాప్తినినియంత్రించవచ్చని తెలిపారు. నియంత్రణలో విశేషంగా కృషి చేసిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు, షీల్డ్స్ అందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిద పోటీ పరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, సరిగా చికిత్స పొందుతున్న వ్యాధి గ్రస్తులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఈ కార్యక్రమములో జిల్లా మాతా శిశు ఆరోగ్య ప్రోగ్రాం అధికారి డా. జైపాల్ రెడ్డి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రసూనా, నర్సింగ్ కళాశాల అద్యపకులు, వైద్య విస్తరణ అధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య విద్యా బోధకులు, ఆర్.యన్.టి.పి.సి. సిబ్బంది, ఆశ కార్యకర్తలు, వివిధ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## త్రిశక్తి మాత ఆలయంలో సామూహిక చండీ హెూమం

**సూర్య,కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని గణేష్ నవదుర్గమండలి ఆధ్వర్యంలో శుక్రవారం త్రిశక్తి మాత ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శివ సారథ్యంలో సామూహిక చండీ హెూమం నిర్వహించారు సుమారు 150 జంటలు హెూమంలో పాల్గొన్నాయి.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ కోరిన కోరికలు నెరవేర్చాలని ప్రార్థించారు.అనంతరం అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ కార్తీక మాసం శుక్రవారం త్రిశక్తి మాత ఆలయంలో పంటలు సమృద్ధిగా పండి ప్రజలు పిల్లా పాపలతో,సుఖ సంతోషాలతో జీవించాలని కోరుతూ ఈ చండీ హెూమం నిర్వహించినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో గణేష్ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్,ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకర్,కోశాధికారి ఆడువాల ప్రభాకర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఎండపల్లి కొత్తపేట శివారు ప్రాంతంలో రోడ్డు ప్రమాదం

## ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొని వ్యక్తి కి తీవ్రగాయలు

**- ఆసుపత్రికి తరలించిన స్థానికులు**

**సూర్య ఎండపల్లి**



మండలంలోని ఎండపల్లి కొత్తపేట శివారు ప్రాంతంలో శుక్రవారం రాష్ట్ర రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది రాజారాంపల్లి నుండి కొత్తపేట వైపు వెళ్తున్న బైక్ ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రాజారాంపల్లి కి చెందిన చంద్రమౌళి అనే వ్యక్తికి తీవ్ర గాయం కాగా స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

## అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

**- ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి:**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రతి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను ఎంతో ఆదరించారని అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు తనపై ఉన్నాయని ఈ నెల మూడున వెలువలనున్న ఫలితాలలో అధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు తన గెలుపును కోరుకున్నారని, 10 సంవత్సరాల పాలనతో విసిగిపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకున్నారని అన్నారు. తన గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎన్నికల సమయంలో తనకు అండగా ఉండి తన గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలోని శ్రీరాముల పల్లెకు చెందిన 32 సంవత్సరంల యువకుడు మృతిచెందగా అతని తల్లి అతని అంత్యక్రియలు నిర్వహించిన అనంతరం తన గెలుపు కోరుతూ తనకు ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి రావడం తన మనసును కలిచి వేసిందన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాల రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువతి మృతి

**సూర్య ధర్మపురి:**



పురుడు పోసుకొని తీవ్ర రక్తస్రావంతో యువతి మృతి చెందిన సంఘటన ధర్మపురి మండలంలో చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నరసయ్య పల్లె గ్రామ పంచాయతీ పరిధి లోని కొత్త కొరండ్లపల్లెకు చెందిన కొక్కుల లాస్య బుధవారం పురిటి నొప్పులతో జగిత్యాలలోని మాత శిశు కేంద్రం లో అడ్మిట్ అయింది. ఆపరేషన్ చేసి మగపిల్లాడు పుట్టాడని ఆసుపత్రి సిబ్బంది బంధువులకు తెలిపారు. కొంత సమయం తరువాత తీవ్ర రక్త స్రావం కావడంతో జగిత్యాల ఆసుపత్రి సిబ్బంది కరీంనగర్ కి పంపాలని తెలుపడంతో కరింనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లినారు. కానీ పరిస్థితి విషమించటంతో కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.




## జాతీయ నాయకుల విగ్రహాలు వద్ద వైన్స్ లు లేకుండా చూడాలి.

**- కలెక్టర్ కి సామాజిక కార్యకర్త వినతి**

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలో జాతీయ నాయకుల విగ్రహాల సమీపంలో మద్యం దుకాణాలను, రెస్టారెంట్లను ఏర్పాటు చేయకుండా చూడాలని, అలాగే మున్సిపల్ పట్టణంలో అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు సామాజిక కార్యకర్త వినతిపత్రం అందజేశారు. సామాజిక కార్యకర్త పాలెపు బాలరాజు మాట్లాడుతూ రాయికల్ పట్టణంలో వివిధ కూడలులో ఏర్పాటుచేసిన జాతీయ నాయకులైన వల్లభాయ్ పటేల్,భరతమాత,గాంధీ విగ్రహం, అంబేద్కర్ విగ్రహం లు ఏర్పాటు చేసిన సమీపంలో మద్యం దుకాణాలు (వైన్స్) లు, రెస్టారెంట్లు నడపడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అంతే కాకుండా అతిగా మద్యం సేవించిన వ్యక్తులు జాతీయ నాయకులను హేళన చేసే విధంగా మాట్లాడుతున్నారని, వారి గౌరవాన్ని అగౌరపరిచే విధంగా చేస్తున్నారని ఆయన అన్నారు. గుళ్ళు బళ్ళు హాస్పిటల్లో బ్యాంకుల వద్ద మద్యం దుకాణాలు రెస్టారెంట్లు నిర్వహించవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ రాయికలలో ఇష్టారాజ్యంగా వైన్సులు నిర్వహిస్తున్నారని కలెక్టర్ ఫిర్యాదు చేశారు ఆయన తెలిపారు. అలాగే రాయికల్ పట్టణంలో పలు వార్డులలో అనుమతులు లేకుండా,ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారని, దీనిపై విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కలెక్టర్కు విన్నవించినట్లు ఆయన తెలిపారు.

## పోలింగ్ కు పోటెత్తిన ఓటర్లు..

**- జిల్లాలో 77.96 శాతం పోలింగ్ నమోదు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 77.96 శాతం పోలింగ్ నమోదు అయినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 81.46 శాతం పోలింగ్ నమోదు కాగా,రామగుండం లో 68.71,మంథని లో 82.74 శాతం పోలింగ్ నమోదు అయింది. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 2 లక్షల 54 వేల 266 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు 2 లక్షల 7 వేల 397 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న 2 లక్షల 21 వేల 19 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు లక్షా 51 వేల 865 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని, మంథని అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న 2 లక్షల 36 వేల 442 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 95 వేల 635 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 7 లక్షల 11 వేల 727 మంది ఓటర్లు ఉండగా, గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ లో 5 లక్షల 54 వేల 897 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# హెచ్.ఐ.వి. ఏయిడ్స్ పై అవగాహనతో ప్రజలలో చైతన్యం కలిగించాలి

## -సీనియర్ సివిల్ జడ్జి ఎం.అర్జున్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

హెచ్.ఐ.వి. ఏయిడ్స్ పై అవగాహనతో ప్రజలలో చైతన్యం కలిగించాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం. అర్జున్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భముగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి నుండి ప్రదాన కూడలి గుండా మండల పరిషత్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీని సీనియర్ సివిల్ జడ్జి ఎం. అర్జున్ జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్బంగా సీనియర్ సివిల్ జడ్జి ఎం.అర్జున్ మాట్లాడుతూ జాతీయ సగటు కంటే తెలంగాణ లో హెచ్.ఐ.వి కేసులు నమోదు అధికంగా ఉందని, అందుకు ఈ వ్యాదిపై అవగాహన పెంచుకోవాలని, ప్రజలలో చైతన్యం కలగాలని, యువత టాటూ వేయుంచుకునే సమయంలో హెచ్ఐవి సోకకుండ జాగ్రత్త వహించాలని కోరారు .ర్యాలీ అనంతరం నిర్వహించిన సమావేశం లో జిల్లా



వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ వివిధ కార్యక్రమాల ద్వారా ఎయిడ్స్ నివారణ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. అనుమానితులు స్వచ్చందంగా ఆసుపత్రులలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత హెచ్.ఐ.వి. నిర్ధారణ పరీక్షలు చేయించుకొని చికిత్స చేసుకోవడం ద్వారా తగు జాగ్రత్తలతో సాధారణ జీవితం గడపవచ్చునని అన్నారు. "లెట్ కమ్యూనిటీ లీడ్" నినాదంతో ఈ సంవత్సరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా నాలుగు విధాలుగా ఈ వ్యాది సోకుతుందని, తల్లి నుండి పిల్లలకు రాకుండా గర్బిణికి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి నిర్ధారణ అయిన వారికి చికిత్స ఇవ్వడం ద్వారా పిల్లలకు సోకకుండా అరికడుతున్నామని, అలాగే రక్త మార్పిడి ద్వారా సోకకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని, మిగిలిన రెండు మార్గాలు అసురక్షిత శృంగారం ద్వారా, మాదక ద్రవ్యాల సిరంజిల ద్వారా ఎయిడ్స్ వ్యాపిస్తుందని, సోకకుండా యువత, ఇతరులు అవగాహన పెంచుకొని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ వ్యాది సోకిన వారికి ఎ.ఆర్.టి. సెంటర్, గోదావరిఖని నందు ఉచితంగా మందులు ఇస్తున్నామని, వ్యాధి



నిర్ధారణ అయిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని, ఈ వ్యాధి గ్రస్తులను అసహించుకొవద్దని అన్నారు. ఈ వ్యాదిని అరికట్టుటకు ఉత్తమ సేవలందించిన ఎన్.జి.ఒ అయిన విహాన్ ప్రాజెక్ట్, సాథి , పద్మ పాణి సొసైటీ ఇతర ఎన్.జి.ఒలు, ఉత్తమ సేవలందించిన వైద్య సిబ్బందికి ప్రశంసా మెమెంటో లు పంపిణీ చేశారు. ఎయిడ్స్ అవగాహనా పై నిర్వహించిన పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్స్ , మెమొంటోస్ అందించారు. ఈ కార్యక్రమములో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రమాకాంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ లు, వివిధ స్థానిక కళాశాలల విద్యార్థులు పాల్గొనగా, సాంస్కృతిక సారథి కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు.

సూర్య పెద్దపల్లి

# మద్యం మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బొమ్మెల్ల రాజమల్లు 55 మద్యం మత్తులో పురుగుల మందు తాగడంతో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే బొమ్మల్ల రాజమల్లు కూలి పని చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. కొన్ని సంవత్సరాల క్రితం అతని భార్య మృతి చెందడంతో ఆ బాధను మరిచిపోవడానికి మద్యానికి బానిసై నిత్యం తాగుతుండేవాడు. రోజు కూలికి వెళుతూ వచ్చిన డబ్బులతో మద్యం సేవించేవాడు. అదేవిధంగా శుక్రవారం ఉదయం మద్యం తాగి ఆ మత్తులో ఏదో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా డాక్టర్ ప్రథమచికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం 108 లో పెద్దపల్లి ధావఖానాకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు.కుటుంబ సభ్యుడైన మృతుని సోదరుడు బొమ్మెల్ల ప్రభాకర్ ఫిర్యాదు మేరకు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాల తరలింపు.....

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాల తరలింపు పూర్తయిందని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో యంత్రాల తరలింపు ప్రక్రియను రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా,. పెద్దపల్లి, మంథని అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు శ్రీధర లతో కలిసి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ మంథని అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించిన ఈవిఎం యంత్రాలను గురువారం రాత్రి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచామని, పెద్దపల్లి, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను శుక్రవారం ఉదయం స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచామని కలెక్టర్ తెలిపారు. ఈవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు జే. అరుణశ్రీ సి.హెచ్. మధుమోహన్, వి.హనుమా నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మేక మృతి

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మేడిపల్లి శివారు తేట్టేకుంట ప్రాంతంలో శుక్రవారం విద్యుత్ ఘాతంతో మేక మృతి చెందింది. రాంనగర్ కు చెందిన మేకల చంద్రయ్య తమ మేకలను మేతకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో మేక ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న గడ్డిని మేస్తూ విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. చంద్రయ్యకు సుమారు రూ.20వేలు నష్టం వాటిల్లింది. బాధితున్నీ ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీరావు, ఎంపీటీసీ ధర్మల. రాజసంపత్, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి,వార్డు సభ్యులు చిట్టవేన స్వప్న తిరుపతి,కుంట సదా లక్ష్మీ, గెల్లు చామంతి కృష్ణ కోరారు.

# ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

## - డాక్టర్ అమరేంద్ర రావు



**సూర్య ముత్తారం**

ముత్తారం మండల కేంద్రంలో డిసెంబర్ 1 ఎయిడ్స్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అమరేంద్ర రావు ఆధ్వర్యంలో హాస్పటల్ సిబ్బందితో కలిసి హాస్పటల్ నుండి అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వరకు ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా డాక్టర్ అమరేంద్ర రావు మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి కావున అందరూ జాగ్రత్తగా ఉండాలని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను అంటరాని వారిగా చూడొద్దని వాళ్లను అందరిలాగానే కలుపుకొని ఉండాలని, ఎయిడ్స్ కు నివారణ ఒకటే మార్గమని ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండి ఎయిడ్స్ ను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ నరసింహారెడ్డి, సూపర్వైజర్ వీరేశం, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ జగదీశ్వర్, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, స్టాఫ్ నర్స్ మంగ కల్పన, సునీత, ఏఎన్ఎమ్ లు స్రవంతి, రమాదేవి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రామగుండం లో గెలిచేది నేనే

## -రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే

## -బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల నిర్విరామ కృషితో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో తిరిగి తానే ఎమ్మెల్యేగా గెలవడం జరుగుతుందని రామగుండం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ తెలిపారు. ఈ మేరకు శు క్రవారం స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని అన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు మెరుగైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. తన పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు దాదాపు రెండు నెలల పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ, గడపగడపకు తీసుకెళ్లడంలో సఫలీకృతులయ్యారని, తన గెలుపే లక్ష్యంగా కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నియోజకవర్గం చైతన్యానికి మారుపేరని, ఉద్యమ కారులను కన్నగడ్డ అని, తనను అక్కున చేర్చుకున్న నేల అని, 2018లో తనకు ఎమ్మెల్యేగా సేవచేసే గొప్ప అదృష్టం, అవకాశమిచ్చిన ప్రజల కోసం రోజులో 18 గంటలు, సంవత్సరంలో 350 రోజులు ప్రజలకు సేవలు అందించడం జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వారు ప్రజలను మభ్యపెట్టడానికి ఎన్నో కుట్రలు చేశారని, తాను ప్రజాప్రతినిధులకుగానీ, ప్రజలకుగానీ, ఓటు కోసం మద్యం, మాంసం పంచలేదని, ఒక్క రూపాయి కూడా ఎవరికీ ఇవ్వలేదని అన్నారు. ప్రజలు ధర్మం, న్యాయం వైపే ఉన్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తనతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన సంక్షేమ పథకాల లబ్ధిదారులు, ప్రజలు స్పందించిన తీరుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు



తెలిపారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో అంతర్గాం జెడ్పిటిసి ఆముల నారాయణ, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, ఎన్.వి.రెడ్డి, బాదే అంజలి, మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ మెంబర్ తస్నీమ్ భాను, పిటి స్వామి, కౌశిక హరి, గోపు ఐలయ్య యాదవ్, పర్లపల్లి రవి, మెతుకు దేవరాజ్, జెవి.రాజు, కాల్వ శ్రీనివాస్, నూతి తిరుపతి, పిల్లి రమేష్, నారాయణ, దాసరి ఎల్లయ్య, దాసరి శ్రీనివాస్, మేకల సమ్మయ్య, గాదం నందు, బండరాజు, కొర్రి ఓదెలు, చింటూ, సంధ్యారెడ్డి, స్వాతి, కళావతి, రమ్య యాదవ్, సమ్మెట సప్న, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# అమాట్ అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్-2024 గోడ ప్రతి ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గణిత శాస్త్రం చాలా ప్రాముఖ్యమైనదని, వివిధ పోటీ పరీక్షలకు ఉపకరిస్తుం దని తద్వారా విజయం సాధించడం చాలా సులువుగా ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో డిసెంబర్ 22వ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహింపబడే అల్ఫోర్స్ మాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ – 2024 గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస రామనుజన్ భారతదేశ చాలా గర్వించదగ్గ గణిత శాస్త్రవేత్తనీ, భారతదేశ గణిత రంగానికి వారు చేసిన సేవలు చారిత్రాత్మకమైనవని, ఆదర్శనీయమైనవని చెప్పారు. చిన్నతనం నుండే వారు గణితం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి గణితశాస్త్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసారని తెలిపారు. వారి విశిష్టతను , చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేయడానికై ప్రతి సంవత్సరం వారి జాపకర్థమై విద్యార్థులకు ప్రతిభ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ సంవత్సరం సైతం అదే స్ఫూర్తితో పరీక్షను నిర్వహించడానికి అన్ని సన్నహాలు చేస్తున్నామని తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద మ్యాథ్స్ ఒలంపియాడ్ అని హర్షం వ్యక్తం చేసారు. ఈ పరీక్షను 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు ఈ నెల 17వ తేదిన (ఆదివారం) ఉదయం 10గ?లకు తెలంగాణలోని వివిధ అల్ఫోర్స్ పాఠశాలల్లో, కళాశాలల్లో పరీక్షను నిర్వహించడం జరుగుతుందని




తెలుపుతూ ఈ పరీక్షల్లో మొదటి 3 స్థానాలలో గెలిచిన విద్యార్థులకు 22వ తేదిన శ్రీనివాసన్ రామనుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహింపబడే జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో అతిథుల చేతుల మీదుగా బహుమతులను, నగదు పారితోషి కాలను ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా విద్యార్థులకు ప్రోత్సాహం అందించడానికై పోటి పరీక్షకు హాజరైన ప్రతి విద్యార్థికి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.ఈ పరీక్షకు ఎటువంటి రుసుము లేదని, అల్ఫోర్స్ శాఖలు ఉన్న హైదారాబాద్, కరీంనగర్, జగిత్యాల, హన్మకొండ, వర్ధన్నపేట, వరంగల్, మంచిర్యాల, నిర్మల్, భైంసా, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మరియు కరీంనగర్ లోని గోపాల్ రావు పేటలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులు ప్యాడ్, పెన్, పెన్సిల్, పాఠశాల నుండి దృవీకరణపత్రం లేదా ఐడి కార్డు తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే వారు గంటకు ముందు సంబంధిత కేంద్రంలో ఉండాలని చెప్పారు.ఇట్టి అవకాశాన్ని విద్యార్థులందరు సద్వినియోగం చేసుకొని గణితశాస్త్రం పట్ల పట్టు సాధించాలని ముందస్తు అభినందనలు తెలియజేశారు. విద్యాసంస్థల యజమాన్యలు వారి విద్యార్థులకు సమాచారం అందజేసి ప్రోత్సాహం అందించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9160294441, 9398230614, 9246934441 నందు సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య సంస్థల సిబ్బంది, పరీక్ష నిర్వహకులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

## - డాక్టర్ అమరేంద్ర రావు




**సూర్య ముత్తారం**

ముత్తారం మండల కేంద్రంలో డిసెంబర్ 1 ఎయిడ్స్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అమరేంద్ర రావు ఆధ్వర్యంలో హాస్పటల్ సిబ్బందితో కలిసి హాస్పటల్ నుండి అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వరకు ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా డాక్టర్ అమరేంద్ర రావు మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి కావున అందరూ జాగ్రత్తగా ఉండాలని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను అంటరాని వారిగా చూడొద్దని వాళ్లను అందరిలాగానే కలుపుకొని ఉండాలని, ఎయిడ్స్ కు నివారణ ఒకటే మార్గమని ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండి ఎయిడ్స్ ను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ నరసింహారెడ్డి, సూపర్వైజర్ వీరేశం, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ జగదీశ్వర్, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, స్టాఫ్ నర్స్ మంగ కల్పన, సునీత, ఏఎన్ఎం లు స్రవంతి, రమాదేవి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రామగుండం లో గెలిచేది నేనే

## -రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే

## -బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల నిర్విరామ కృషితో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో తిరిగి తానే ఎమ్మెల్యేగా గెలవడం జరుగుతుందని రామగుండం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ తెలిపారు. ఈ మేరకు శు క్రవారం స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని అన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు మెరుగైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. తన పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు దాదాపు రెండు నెలల పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ, గడపగడపకు తీసుకెళ్లడంలో సఫలీకృతులయ్యారని, తన గెలుపే లక్ష్యంగా కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నియోజకవర్గం చైతన్యానికి మారుపేరని, ఉద్యమ కారులను కన్నగడ్డ అని, తనను అక్కున చేర్చుకున్న నేల అని, 2018లో తనకు ఎమ్మెల్యేగా సేవచేసే గొప్ప అదృష్టం, అవకాశమిచ్చిన ప్రజల కోసం రోజులో 18 గంటలు, సంవత్సరంలో 350 రోజులు ప్రజలకు సేవలు అందించడం జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వారు ప్రజలను మభ్యపెట్టడానికి ఎన్నో కుట్రలు చేశారని, తాను ప్రజాప్రతినిధులకుగానీ, ప్రజలకుగానీ, ఓటు కోసం మద్యం, మాంసం పంచలేదని, ఒక్క రూపాయి కూడా ఎవరికీ ఇవ్వలేదని అన్నారు. ప్రజలు ధర్మం, న్యాయం వైపే ఉన్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తనతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన సంక్షేమ పథకాల లబ్ధిదారులు, ప్రజలు స్పందించిన తీరుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు




తెలిపారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో అంతర్గాం జెడ్పిటిసి ఆముల నారాయణ, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, ఎన్.వి.రెడ్డి, బాదే అంజలి, మున్సిపల్ కార్పొరేషన్ కో–ఆప్షన్ మెంబర్ తస్నీమ్ భాను, పిటి స్వామి, కౌశిక హరి, గోపు ఐలయ్య యాదవ్, పర్లపల్లి రవి, మెతుకు దేవరాజ్, జెవి.రాజు, కాల్వ శ్రీనివాస్, నూతి తిరుపతి, పిల్లి రమేష్, నారాయణ, దాసరి ఎల్లయ్య, దాసరి శ్రీనివాస్, మేకల సమ్మయ్య, గాదం నందు, బందరాజు, కొర్రి ఓదెలు, చింటూ, సంధ్యారెడ్డి, స్వాతి, కళావతి, రమ్య యాదవ్, సమ్మెట సప్న, నాగమణి తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేశ్ ఆధ్వర్యంలో వెలిచాల గ్రామంలోని ప్రశాంతి బాల బాలికల కేర్ గృహంను సందర్శించి ఎయిడ్స్ వ్యాధి కి గురైన బాలబాలికలకు భారత రాజ్యాంగం కల్పిస్తున్న హక్కుల గురించి, పిల్లలు బాల్యం నుంచే మంచి నడవడిక ను అలవర్చుకోవాలని, చక్కగా చదువుకొని క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని, ఈ సందర్భంగా వసతి గృహం లో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ తో పాటు లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ కృష్ణార్జున చారి, తణుకు మహేష్, ఆశాడపు శ్రీనివాస్, వసతి గృహం నిర్వాహకులు సిరిల్ పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక

**సూర్యకరీంనగర్ రూరల్**

ఎస్.జి.ఎఫ్. జాతీయ స్థాయి ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలకు అలుగునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థి నిజాం అస్మిత ఎంపికైనట్లు పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాదరావు తెలిపారు,ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన నిజాం అస్మితను శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాదరావు అభినం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నవంబర్ 26న వరంగల్ జిల్లా తొర్రూరులో ఎస్. జి .ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలలో నిజాం అస్మిత అత్యధిక ప్రతిభ కనబరచి కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. డిసెంబర్ 7 నుంచి 10 వరకు గుజరాత్ రాష్ట్రంలోని నందియాడ్లో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనునుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ వి. యు. ఎం. ప్రసాద్, అనుకర్ రావు, రష్మిత, ప్రసూన, వినోద్ రావు,ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ సమన్వయకర్త ఆర్.నాగరాజు పి.ఈ.టీ లు తిరుపతి, శ్రీధర్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ యువతి మృతి

**సూర్య ధర్మపురి:**

పురుడు పోసుకొని తీవ్ర రక్తస్రావంతో యువతి మృతి చెందిన సంఘటన ధర్మపురి మండలంలో చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నరసయ్య పల్లె గ్రామ పంచాయతీ పరిధి లోని కొత్త కొరండ్లపల్లెకు చెందిన కొక్కుల లాస్య బుధవారం పురిటి నొప్పులతో జగిత్యాలలోని మాత శిశు కేంద్రం లో అడ్మిట్ అయింది. ఆపరేషన్ చేసి మగపిల్లాడు పుట్టాడని ఆసుపత్రి సిబ్బంది బంధువులకు తెలిపారు. కొంత సమయం తరువాత తీవ్ర రక్త స్రావం కావడంతో జగిత్యాల ఆసుపత్రి సిబ్బంది కరీంనగర్ కి పంపాలని తెలుపడంతో కరింనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లినారు. కానీ పరిస్థితి విషమించటంతో కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా సమన్వయం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఈనెల 3న జరిగే అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయం చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లో బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ లెక్కింపు జరిగేలా చూడాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. సంబంధిత రిపోర్ట్ లు ఎప్పటి కప్పుడు పంపాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తమకు నిర్దేశించిన విధుల పై పూర్తి అవగాహన పెంపొందిచుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. జనరేటర్, నెట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్ లు, వివి ప్యాట్ లను నిబంధనలను అనుసరించి భద్రపరచాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, ఇంచార్జీ అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి,రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్, మధు సూదన్ , ప్రత్యేక ఉప కలెక్టర్ బి గంగయ్య, సిపిఓ పిబి శ్రీనివాస చారి, డిపిఓ రవీందర్, పి ఆర్ ఈ ఈ సూర్య ప్రకాష్, డి పి ఆర్ ఓ మామిండ్ల దశరథం, జిల్లా లేబర్ అధికారి రఫీ, ఈడీఎం శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ లో 83.19 శాతం పోలింగ్

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గానికి గురువారం జరిగిన ఎన్నికల్లో 83.19% పోలింగ్ నమోదైనట్లు హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు తెలిపారు హుజురాబాద్ నియోజకవర్గం లో ఓటర్ల సంఖ్య రెండు లక్షల 49 వేల 550 కోట్లు ఉండగా రెండు లక్షల ఏడు వేల 409 ఓట్లు పోలైనట్లు ఆయన తెలిపారు కాగా ఇందులో పురుషుల ఓట్లు 1,21,809 ఉండగా 1,02,194 ఓట్లు పోలయ్యాయి మహిళల ఓట్లు 1,27, 743 కాగా వాటిలో 1,05,410 ఓట్లు పోలయ్యాయని ఆయన తెలిపారు నియోజకవర్గంలో ఆరుగురు ఇతరులు ఉండగా ఐదుగురు మాత్రమే ఓటు వేశారని పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎం బాక్స్ లు అన్నింటిని జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ కళాశాల లో గల స్ట్రా గ్రూప్లో పోలీసుల బంధంస్తు మధ్య భద్రపరిచినట్లు ఆయన తెలిపారు ఈనెల మూడవ తేదీన వీటి లెక్కింపు ఉంటుందని లెక్కింపు కోసం హాజరయ్యే రాజకీయ పార్టీల ఏజెంట్లు ఒకరోజు ముందే పాసులు తీసుకొని సమయాన్ని కంటే ముందుగా హాజరు కావాలని ఆయన కోరారు

# అంధకారంలో ముత్తారం

**సూర్య ముత్తారం**

మండల కేంద్రమైన ముత్తారం రెండు గంటలకు పైగా అంధకారంలో ఉంది. విద్యుత్ బిల్లులు కట్టని వారి కనెక్షన్లు ఉదయాన ట్రాన్స్కో అధికారులు కట్ చేశారు. రాత్రి వేళలో చీకటి ఉండడంతో విద్యుత్ బిల్లులు చెల్లిస్తామని చెప్పడంతో ట్రాన్స్కో అధికారులు సబ్స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో మండల కేంద్రంలోని ముత్తారం చీకటిగా మారింది. దాదాపు రెండు గంటలకు పైగా కరెంటు లేకపోవడంతో వ్యాపారులు మండల ప్రజలు చీకట్లో నాన అవస్థలు పడ్డారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నించగా ఉదయం బిల్లులు కట్టని వారి విద్యుత్ సరఫరాలను నిలిపివేశామని, సాయంత్రం కట్టడంతో కనెక్షన్లు ఇస్తున్నామని చెప్తున్నారు. విద్యుత్ శాఖ పనితీరుతో గ్రామంలో ఉండే ప్రజలందరూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పది మంది వలన వేల మందిని ఇబ్బంది పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. వెలుగుండగానే కనెక్షన్లు ఇస్తే బాగుండని అంటున్నారు. సమన్వయం లేకుండా పనిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.





# నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని ధర్మారం లో యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకొన్నారు.యాదవ సంఘం అధ్యక్షుడుగా అసరి అంజయ్య, ఉపాధ్యక్షుడుగా అసరి రాజయ్య, కోశాధికారి గా అసరి తిరుపతి, కార్యవర్గసభ్యులుగా అసరి మమతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న యాదవ కుల సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.యాదవ సంఘ అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు గంగుల ప్రశాంత్,అసరి ఎల్లయ్య,అసరి వెంకటేశం,రేండ్ల దేవయ్య, పర్శరాములు, కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు..



# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఇటీవల హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో మృతి చెందిన ఇజ్జిగిరి వెంకటస్వామి, వేద సరోజన ల కుటుంబాలకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరువురికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు మేడుదుల తిరుపతి, హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు స్వర్గం వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ నాయకుల విగ్రహాలు వద్ద వైన్స్ లు లేకుండా చూడాలి.

## - కలెక్టర్ కి సామాజిక కార్యకర్త వినతి

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలో జాతీయ నాయకుల విగ్రహాల సమీపంలో మద్యం దుకాణాలను, రెస్టారెంట్లను ఏర్పాటు చేయకుండా చూడాలని, అలాగే మున్సిపల్ పట్టణంలో అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు సామాజిక కార్యకర్త వినతిపత్రం అందజేశారు. సామాజిక కార్యకర్త పాలెపు బాలరాజు మాట్లాడుతూ రాయికల్ పట్టణంలో వివిధ కూడలులో ఏర్పాటుచేసిన జాతీయ నాయకులైన వల్లభాయ్ పటేల్,భరతమాత,గాంధీ విగ్రహం, అంబేద్కర్ విగ్రహం లు ఏర్పాటు చేసిన సమీపంలో మద్యం దుకాణాలు (వైన్స్) లు, రెస్టారెంట్లు నడపడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అంతే కాకుండా అతిగా మద్యం సేవించిన వ్యక్తులు జాతీయ నాయకులను హేళన చేసే విధంగా మాట్లాడుతున్నారని, వారి గౌరవాన్ని అగౌరపరిచే విధంగా చేస్తున్నారని ఆయన అన్నారు. గుళ్ళు బళ్ళు హాస్పిటల్లో బ్యాంకుల వద్ద మద్యం దుకాణాలు రెస్టారెంట్లు నిర్వహించవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ రాయికలలో ఇష్టారాజ్యంగా వైన్సులు నిర్వహిస్తున్నారని కలెక్టర్ ఫిర్యాదు చేశారు ఆయన తెలిపారు. అలాగే రాయికల్ పట్టణంలో పలు వార్డులలో అనుమతులు లేకుండా,ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారని, దీనిపై విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కలెక్టర్కు విన్నవించినట్లు ఆయన తెలిపారు.

# పోలింగ్ కు పోటెత్తిన ఓటర్లు..

## - జిల్లాలో 77.96 శాతం పోలింగ్ నమోదు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 77.96 శాతం పోలింగ్ నమోదు అయినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 81.46 శాతం పోలింగ్ నమోదు కాగా,రామగుండం లో 68.71,మంథని లో 82.74 శాతం పోలింగ్ నమోదు అయింది. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 2 లక్షల 54 వేల 266 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు 2 లక్షల 7 వేల 397 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న 2 లక్షల 21 వేల 19 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు లక్షా 51 వేల 865 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని, మంథని అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న 2 లక్షల 36 వేల 442 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 95 వేల 635 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 7 లక్షల 11 వేల 727 మంది ఓటర్లు ఉండగా, గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ లో 5 లక్షల 54 వేల 897 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# విద్యుత్ షాక్ తో మేక మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మేడిపల్లి శివారు తేట్టేకుంట ప్రాంతంలో శుక్రవారం విద్యుత్ ఘాతంతో మేక మృతి చెందింది. రాంనగర్ కు చెందిన మేకల చంద్రయ్య తమ మేకలను మేతకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో మేక ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న గడ్డిని మేస్తూ విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. చంద్రయ్యకు సుమారు రూ.20వేలు నష్టం వాటిల్లింది. బాధితున్నీ ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీరావు, ఎంపీటీసీ ధర్మల. రాజసంపత్, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి,వార్డు సభ్యులు చిట్టవేన స్వప్న తిరుపతి,కుంట సదా లక్ష్మీ, గెల్లు చామంతి కృష్ణ కోరారు.

# స్ట్రాంగ్ రూమ్ కు ఈవీఎం యంత్రాల తరలింపు

## - రామగుండం నియోజకవర్గంలో 68.71 శాతం పోలింగ్

## - ఓటు వేసేందుకు అనాసక్తి చూపించిన పట్టణ ఓటర్లు!

**సూర్య-గోదావరిఖని:**

ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఈవీఎం పరికరాలు, పోలింగ్ సామాగ్రి ని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ మేరకు శుక్రవారం ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన వివరాలతో కూడిన ఒక ప్రకటనను మీడియ ఇంచార్జ్ రజిని విడుదల చేశారు. గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ లో 2,21,019 మంది ఓటర్లకు గాను 1,51,865 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడంతో 68.71 శాతం పోలింగ్ నమోదైనట్లు పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవిఎం యంత్రాల తరలింపు పూర్తయి ందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 7 లక్షల 11 వేల 727 మంది ఓటర్లు ఉండగా, గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ లో 5 లక్షల 54 వేల 897 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, 77.96 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ రెమా రాజేశ్వరి మాట్లాడుతూ గురువారం సాయంత్రం పోలింగ్ అనంతరం డిస్ట్రిబ్యూటింగ్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ ల యందు ఈవిఎమ్ పరికరాలు, పోలింగ్ సామాగ్రి కి పూర్తిస్థాయిలో భద్రత కల్పించడం జరిగిందని, శుక్రవారం ఉదయం పోలీస్ ఎస్కార్ట్స్, బాడీగార్డ్స్ వాహనాల తో కౌంటింగ్ సెంటర్‌కు తరలించామని, ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా ఏర్పాట్లను సిఆర్పిఎఫ్ బలగాలతో కలిసి సమర్థవంతంగా, సజావుగా చేపట్టడం జరిగింది అని తెలిపారు. శుక్రవారం ఉదయం రామగిరి మండలంలోని జేఎన్ టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో యంత్రాల తరలింపు ప్రక్రియను రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఈవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రా లను తరలించామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా 2,21,019 మంది ఓటర్లకు గాను 1,51,860 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కున్నారు. అంత ర్గాం మండలంలో 20,050 ఓట్లకు గాను 16,465 మంది, పాలకుర్తి మండలంలో 22,370 మంది ఓటర్ల కుగాను 18,145 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1,78,599 మంది ఓటర్లకు గాను 1,17,255 మంది ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగిం చుకోవడంతో ఇక్కడ పోలింగ్ శాతం తగ్గింది. అయితే గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన ఓటర్లు దాదాపు 82 శాతం వరకు ఓటు హక్కు వినియోగించు కున్నప్పటికీ పట్టణ ప్రాంతానికి వచ్చేసరికి ఓటర్లకు ఆశించిన రీతిలో అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి రావలసింది రాకపోవడంతో 65.65 శాతం మంది ఓటర్లు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతేకాకుండా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు పార్టీని వీడుతామనే బెదిరిం పులు, కొంతమంది లోపాయికారిగా కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వడంతో, స్వచ్ఛందంగా ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రకటిం చడంతో ఈసారి నియోజకవర్గంలో గందర గోళంగా, అయోమయంలో ఎన్నికలు జరిగినట్లు పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో పట్టణ ఓటర్లు ఓటు వేసేందుకు అనాసక్తి చూపినట్లు ప్రస్ఫుటం అవుతోంది. మొత్తానికి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.







# టవర్ సర్కిల్ వద్ద బండి సంజయ్ సందడి..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన అనంతరం బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ శుక్రవారం కరీంనగర్ టవర్ సర్కిల్ కు వెళ్ళారు. అక్కడ ఉన్న మామాజీ జిలేబి సెంటర్ వద్ద బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి జిలేబీ తిన్నారు. సామాన్య ప్రజలలాగా బండి సంజయ్ అక్కడికి రావడంతో పలువురు షాప్ యజమానులు, ప్రజలు తనను కలవడానికి వచ్చారు. ఈ సందర్భంగా వారి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో నిన్నటి వరకు బిజీ బిజీగా గడిపిన సంజయ్ కుమార్, నేడు కాస్త ఫ్రీ టైం దొరకడంతో ఇలా సేద తీరారు.



## కుటుంబంతో.....



శాసనసభ ఎన్నికల కోసం గత నాలుగు నెలలుగా కుటుంబానికి దూరంగా ఉండి ప్రచారం నిర్వహించిన హుజురాబాద్ టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికలు అయిపోవడంతో శుక్రవారం తన సతీమణి పాడి శాలిని రెడ్డితో కలిసి భోజనం చేస్తున్న దృశ్యం

**సూర్య, హుజురాబాద్**

## ఏకాంతంగా.... ప్రశాంతంగా



ఎన్నికల ప్రచారం పోలింగ్ పూర్తి కాగానే తన ఎన్నికల పోలింగ్ సరళి పై అనుచరులతో చర్చించిన అనంతరం స్నేహితులు, కుటుంబ సభ్యులకు ఫోన్ లో మాట్లాడుతున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

# పోలింగ్ సరళి ఎవరికి మేలు...!?

## - మందకోడిగా సాగి పుంజుకున్న పోలింగ్ - ఆఖరి నిమిషంలో భారీగా పోలింగ్

**సూర్య, హుజురాబాద్**

అనుకున్నదొక్కటి..... అయినది ఒక్కటి అన్న చందంగా మారింది హుజురాబాద్ నియోజకవర్గం పోలింగ్ సరళి. గురువారం జరిగిన హుజురాబాద్ శాసనసభ ఎన్నికల పోలింగ్ సరళి తీరును పరిశీలిస్తే ఏ పార్టీకి ప్రయోజనం కలిగిస్తుందో.... ఏ పార్టీ కొంపముంచుతుందో తెలియని అయో మయ అగమ్య పరిస్థితి ఎదురైంది. హుజురాబాద్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేని విధంగా పోలింగ్ మొదట మందకోడిగా సాగి చివరి రెండు గంటల్లో భారీగా పెరిగింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ రెండు గంటల వరకు కూడా కేవలం 5.63% మాత్రమే పోలింగ్ జరగడంతో హుజురాబాద్ లో పోటీ చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థుల తో పాటు వారి అనుచరులు, రాజకీయ నాయకులు, అధికారులు సైతం విస్మయానికి గురయ్యారు. సహజంగా పోలింగ్ ప్రారంభం కావడంతో వివిధ వర్గాలకు చెందిన, చదువుకున్న వారు, ఉద్యోగస్తులు వ్యాపార వర్గాల వారు ఓట్లు వేసి తమ తమ కార్యకలాపాలు చూసుకుంటారు. సహజంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం పూట భోజన విరామం అనంతరమే పోలింగ్ ఎక్కువగా ఉంటుంది. దీనికి భిన్నంగా పోలింగ్ ప్రారంభమై రెండు గంటల వ్యవధిలో కూడా కేవలం ఐదు శాతం పోలింగ్ కావడం, ఓటింగ్ కోసం ఓటర్లు నిరాసక్తత వ్యక్తం చేస్తున్నట్లుగా నాయకులు గుర్తించారు. ఉప ఎన్నికల ప్రభావం మూలంగా



ఓటర్లు తమకు పోటీ చేసే అభ్యర్థులు ఏదో కానుకలుస్తారని ఆశించారు. ఇతర ప్రాంతాల నుండి సైతం నాయకులు చెప్పడంతో ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి సొంత గ్రామాలకు వచ్చిన వారిని సైతం ఏ రాజకీయ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు సైతం పట్టించుకోలేదు. ఉప ఎన్నికల ప్రభావంతో అదే భావనలో ఉన్న ఓటర్లు తమకు అభ్యర్థులు నుండి ఎలాంటి కానుకలు అందకపోవడంతో ఓటింగ్ పట్ల శ్రద్ధ చూపలేదు. 11 గంటల వరకు కేవలం 18.03% పోలింగ్ జరిగింది. కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు ఓటర్లు భావించినట్లుగా ఆశలు తీర్చలేకపోవడంతో నిరాశకు గురైన పలువురు ఓటర్లు ఆయా పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులకు ఫోన్లు చేసి ఓటింగ్ కు వెళ్లాలా వద్దా అంటూ ప్రశ్నించడం మొదలుపెట్టారు. దీంతో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు తమ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకున్నారు. మధ్యాహ్నం నుండి మెల్లమెల్లగా ఓటింగ్ శాతం పెరుగుతూ మూడు గంటలకు 55.71% వరకు ఓటింగ్ కు చేరింది. 5 గంటల వరకు 70.23% పోలింగ్ నమోదయింది. అయితే మూడు గంటల తర్వాత వివిధ గ్రామాల, పట్టణాలలోని ఓటర్లు, నాయకులకు ఫోన్లు చేసి చేసి వారితో గొడవపడి నిరాశతో పోలింగ్ బూతులకు వచ్చారు. కాగా హుజురాబాద్, జమ్మికుంట లతో పాటు పలు గ్రామాల్లో నాలుగు గంటల తర్వాత వందలాది మంది పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. దీనివల్ల పోలింగ్ సమయం అయిపోయినప్పటికీ అధికా రులు వారిని రాత్రి 7:30 వరకు కూడా ఓటు వేయడానికి అనుమతిచ్చారు. ఐదు గంటల వరకు 70% ఉన్న పోలింగ్ పూర్తి అయ్యేవరకు 83.19% కు చేరింది. దీంతో ఈ రెండు గంటల వ్యవధిలో పోలింగ్ శాతం ఒక్కసారిగా 13 శాతం పెరగడంతో ఈ ఓట్లన్నీ ఏ పార్టీకి పడ్డాయో తెలియక విశ్లేషకులు, రాజకీయ నాయకులు స్పష్టమైన నిర్ణయం చెప్పడానికి శంశయిస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో మొత్తం ఓట్ల సంఖ్య 2,49,550 కాగా ఇందులో 2,07,409 ల మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. పురుషుల సంఖ్య 1,21,809 కాగా ఓటు వేసిన వారు 1,02,194 మంది. మొత్తం మహిళా ఓటర్ల సంఖ్య 1,27,743 కాగా అందులో ఓటేసిన వారు 1,05,410 మంది. ఇతరులు ఆరుగురు ఉండగా కేవలం ఐదుగురు ఓటు వేశారు. పోలింగ్ సరళిని పరిశీలిస్తే ఏ పార్టీకి మేలు చేస్తుందో.... ఏ పార్టీ ని దెబ్బతీస్తుందో..... తెలియక నాయకులు తలలు పట్టుకుంటున్నారు.